409) బౌళి

ప॥ కన్నులపండుగలాయ కమ్మి సేవించేవారికి । సన్నుల దాసులము సంతసించేము ॥

చ॥ పడతు లిద్దరు నీపాదముల వొత్తగాను । కొడుకు బ్రహ్మదేవుడు కొలువగాను ।
కడుపులో లోకములు కడు జయవెట్టగాను । గుడిగొన నీబ్రదుకు గోవిందరాజా ॥

చ॥ మెత్తగా శేషుడు నీకు మించుబరపై వుండగా । జొత్తుమధుకైటభులు సుక్కి వోడగా ।
హత్తి దేవతలు నిన్ను నందరు బూజింపగాను । కొత్తలాయ నీబ్రదుకు గోవిందరాజా ॥

చ॥ పరగి నీముందరను పంచబేరము లుండగా । గరిమ జక్రము నీకు గాపైవుండగా ।
తిరమై శ్రీవేంకటాద్రితిరుపతిలోపలను । గొరబాయ నీబ్రదుకు గోవిందరాజా ॥